ఆస్తికోసం ఆలోచించే కొడుకులున్న ఈ రోజుల్లో తండ్రికోసం ఆమె తీసుకున్న నిర్ణయం?

# ఈతరం ఆడపిల్ల




జీవితం ఓ పెద్ద పజిల్. చాలా తెలివిగా కొన్ని గళ్లు పూర్తిచేసి 'ఆహా ఓహో' అనుకుంటాం. అంతలోనే ఏదో ఒక విషయం కొరుకుడు పడకుండా అయి పజిల్ సాల్వ్ చేయడం పూర్తికాదు.

ప్రస్తుతం రాజశేఖర్ గారి పరిస్థితి అలావే వుంది. ఆయనకు నలుగురు సంతానం. ఇద్దరు కొడుకులు జీవితంలో ఉద్యోగాలలో స్థిరపడ్డారు. పెద్దకూతురు సుజాతను మేనల్లుడికిచ్చి పెళ్లిచేశారు. అతడు బ్యాంక్ ఎంప్లాయి. చిన్న కూతురు భారతి పెళ్లి ఉన్నంతలో ఘనంగానే జరిపించాడు. చిన్న అల్లుడు తాలూకాఫీసులో క్లర్క్. పెద్ద కూతురు ఎలానూ హైదరాబాద్‌లో వుంటోంది. దూరం! చిన్న కూతురన్నా కాస్త దగ్గరగా వుంటుందని సంతోషపడ్డారు. అంతా బాగానే వుంది. అసలు చిక్కంతా పెద్దకూతురు సుజాతతోనే వచ్చిపడింది.


చెల్లెలు పెళ్లికని వచ్చింది. 16 రోజుల పండుగ అయింది. అయినా వెళతాను అనడంలేదు.

లోగడ ఎప్పుడైనా వస్తే వారం రోజులు వుండడం ఎక్కువ. విషయమేమిటో తెలీక తికమకపడుతున్నారు రాజశేఖరంగారు.

ఆరోజు లైబ్రరీనుండి వస్తూనే దొడ్లోకి వెళ్లి కాళ్లు కడుక్కొని భార్య ఇచ్చిన టవల్‌తో ముఖం తుడుచుకున్నారు.

మంచినీళ్లు త్రాగి గ్లాస్ క్రింద పెడుతూ,

"అమ్మాయి విషయం ఏమైనా కదిపి చూశావా? ఎప్పుడు వెళతానంటుంది?" అన్నారు.



ఆ మాటలకు రాజ్యలక్ష్మి "ఏమోనండి. నాకు ఎలా అడగాలో తెలియడంలేదు. వుంటే వుండనివ్వండి. ఏం పోయింది. అసలు విషయం ఏమైనా వుంటే అదే చెప్తుంది. ఊరికే వుండాలనిపించి వుందేమో! మనమే అనవసరంగా గాభరా పడుతున్నామేమో!" అంది.

"ఏమో! రాజ్యం నాకేదో దిగులుగా

వుంది. కారణమేమీ లేకుండా అది ఇన్ని రోజులు వుండదేమో అనిపిస్తుంది'' అన్నారు రాజశేఖరంగారు. ఆయన స్వరంలో కొంత ఆవేదన.

''మీరు భోజనానికి లేవండి'' అంది లోనికి వెళ్తూ.

మళ్లీ ఏదో గుర్తుకొచ్చిన దానిలా వెనక్కి వచ్చి ''మొన్న వెళ్తున్నప్పుడు ఆనంద్ మీతో ఏమైనా ప్రత్యేకించి చెప్పాడా? స్టేషన్‌కి వెళ్లారుగా పంపడానికి'' అంది లోగొంతుకతో.

''ఏమీ ప్రత్యేకించి చెప్పలేదే. మామయ్యా! సుజాత ఒక వారం వుంటానంటుంది. నేను వచ్చి తీసుకువెళతాలే'' అన్నాడు గుర్తుకు తెచ్చుకుని.

ఆరోజుకి ఆ ప్రస్తావన అంతటితో ముగిసింది.

◇ ◆ ◇

ఆరోజుసాయంత్రం భారతి స్టూలు వేసుకుని సన్నజాజి పూలన్నీ కోసింది. సుజాత పెద్ద మాల కట్టి మూడు భాగాలు చేసింది.

అలా పెద్ద బజారువరకు వెళ్లివచ్చిన రాజశేఖరంగారికి కూతుళ్లిద్దరు అలా చిన్నప్పటిలా పూలుకోసి మాలలు కట్టి పెట్టుకోవడం, కలివిడిగా వుండడం చాలా సంతోషాన్ని కలిగించింది.

ఆ మాటే అన్నారు ఆరోజు రాత్రి భార్యతో.

''రాజ్యం. మనం మరీ అపోహ పడ్డామేమో అనిపిస్తుంది. సుజాత ఏదో వుండాలనిపించి వుండి వుంటుంది. మనమే అపోహాలు అపార్థాలు తీసుకుంటున్నామేమో'' అన్నారు

''అవునేమో'' అంది ఆమె ఎటూ చెప్పలేక.

అలా మరికొన్ని రోజులు గడిచిపోయాయి.

◇ ◆ ◇

ఆరోజు రాజశేఖరంగారు అప్పుడే టౌను నుండి వచ్చారు. భారతి, సుజాత కారమ్స్ ఆడుతూ కనిపించారు.

ఇద్దరు లేచివెళ్లి ఒకరు మజ్జిగ గ్లాసుతోను మరొకరు కాళ్లకు నీళ్లచెంబు తీసుకొచ్చారు.

కాళ్లు కడుక్కుని మజ్జిగ త్రాగి సేదదీరిన ఆయన అప్పుడే అనుకున్నారు. ''ఎంతయినా కూతుళ్లు కూతుళ్లే. మనసెరిగి మసలుకుంటారు'' అని.

''అమ్మా సుజాతా! నీకు పానుగంటివారి 'సాక్షి' వ్యాస సంపుటాలు కావాలన్నావుగా లోగడ. నీవు వెళ్లేటప్పుడు తీసుకువెళతావని తెచ్చానమ్మా. ఇవిగో'' అంటూ సంచిలోంచి పుస్తకాలు తీసి ఇచ్చారు.

''నాన్నగారూ చూడండి. అక్క గేమ్‌లో ఓడిపోయింది. బెట్‌కాసింది. గేమ్‌కి వందరూపాయలు. రెండుసార్లు ఓడిపోయింది. రెండు వందలు ఇవ్వాలి. ఇవ్వనంటుంది. మంచి నైల్‌పాలిష్, మంచి కాస్మెటిక్స్ కొనుక్కోవచ్చుగదా అని ఆశపడుతుంటే'' అంది భారతి తండ్రికి ఫిర్యాదు చేస్తూ.

అక్కవంక చూస్తూ ''నీకంటే బావే మెరుగు. బావ అయితే ఈపాటికి ఇచ్చేవాడు'' అంది మూతివంకర పెడ్తూ అక్కని

ఉడికింపజేస్తూ.

సుజాతకూడా భారతి మాటలకు ఇంకో సారైతే ఫక్కున నవ్వేదే. సీరియస్‌గా వుండా లనుకుని పట్టుదలగా వుంది.

"అవునే. నీకంటె లక్షరూపాయల కట్నం, పాతిక కాసుల బంగారం ఇచ్చారు కాబట్టి డబ్బంటే లెక్క వుండదేమో!

నాకేముంది? అత్తయ్య కొడుకేగా అని ముప్పై వేల కట్నం, పదికాసుల బంగారంతో సరిపెట్టారు. మరి నేను డబ్బు జాగ్రత్తగా వాడుకోవద్దా? అంది సుజాత.

"అదేమిటి సుజాత? నీ పెళ్లినాటి కట్నానికి ఈరోజు మీ ఆటలోని బెట్ డబ్బు విషయానికి సంబంధం ఏమిటే?" అంది వంటగదినుండి ఇవతలికి వస్తూ రాజ్యలక్ష్మి.

"సంబంధం ఎందుకు లేదమ్మా, నా పెళ్లి అయి మాత్రం ఎన్నేళ్లయింది అయిదేళ్లేగ. భారతికి నాకు మాత్రం తేడా ఏమిటి? కట్నంలో అంత తేడా? అత్తయ్య మామయ్య పోయారని బావకు నాన్నగారు చదువు చెప్పించినంత మాత్రాన నాకు కట్నం అంత తక్కువ ఇవ్వాలా?" అంది సుజాత.

"నా మేనల్లుడుకూడా ఇలా అని వుండదేమో.. అసలు ఇదంతా ఆనంద్‌కి కలిగిన ఆలోచనా? లేక నీకు కలిగిన ఆలోచనా?" అన్నారు రాజశేఖరంగారు కూతురువంక కటువుగా చూస్తూ.

"ఎవరి ఆలోచనైతేనేం? ఇద్దరిదీ. సరేనా? అంది సుజాత మొండిగా.

"ఇన్నెందుకు? అసలు విషయానికి వస్తున్నా. మొన్ననేగా నాన్నగారి ప్రావిడెంట్ ఫండ్ వగైరా వచ్చినవి. చెల్లెలికి పెళ్లికి పోను ఇంకా కాష్ మిగిలింది. నాకుకూడా ఓ లక్ష ఇవ్వండి. మేము హైదరాబాద్‌లో సైట్ కొనుక్కున్నాంగా. ఇల్లు కట్టుకోవాలి. ఆనంద్ మాట అయినా నా మాట అయినా ఇదే... మీరు కాష్ ఇచ్చాక నేను హైదరాబా

## ఆటో

"మనదేశంలో నాలుగు చక్రాల ఆటోల్ని తయారుచేయడం ఎప్పుడు మొదలుపెట్టారు" అడిగాడు సుబ్బారావు ఆటోడ్రైవర్ని.

"మీరెక్కడ చూశారుసార్" అడిగాడు డ్రైవర్ ఆశ్చర్యంగా.

"నీ ఆటోలోనే... నాలుగో చక్రం మీటర్‌లో వుందిగా"

— కవితావర్ష (గుంటూరు)



ద్ వెళ్తాను'' తను చెప్పవలసింది అయిపోయి ంది అన్నట్టు లేచింది సుజాత.

ఈసారి త్రాప్పడి చూడడం ముగ్గురి వంతయింది.

రాజశేఖరంగారు దీర్ఘంగా నిట్టూర్చారు. పజిల్ కి కీ దొరికింది. ఈ తరం ఆడపిల్లల్లో వచ్చిన మార్పుకే ఆయన కలతచెందారు.

◇ ◆ ◇

ఆ రాత్రి రాజశేఖరంగారన్నారు భార్య తో "రాజ్యం, ఏం చేద్దాం మరి" అని.

"అవునండి. నాకు ఏమీ తోచడంలేదు మరి. పెద్ద కొడుకు, కోడలు ఇల్లు కట్టుకోను లోన్ పెట్టుకున్నాం. ఏభై వేలన్నా సర్దమని చెప్పారుగా. రెండోవాడు రామం భార్య కట్నానికి తోడు మీరు కొంత ఇస్తే అపార్టుమెంటు కొనుక్కుంటాను అన్నాడు. ఉన్న లక్ష రూపాయలు ఎవరికి ఎలా సర్దుబాటు చెయ్యాలా అని అనుకుంటుంటే అమ్మాయి ఇలా భీష్మించుకుకూర్చుంది డబ్బు ఇస్తేనే వెళతానంటూ. ఏమీ పాలుపో వడంలేదు. మనవే ఎవరూ పంచుకుంటాం అనలేదు'' అంది ఆమె కాస్త కోపంగా.

ఇద్దరు కలిపి సుజాతకు డబ్బు ఇచ్చి ఆమె కాపురం నిలబెట్టాలి అనుకున్నారు. కొడుకులు ఇళ్ళు ఈ రోజు కాకపోతే రేపు ఏర్పరచుకుంటారులే' అనుకున్నారు.

రాజశేఖరంగారు మరు రోజు బ్యాంక్ కి వెళ్ళి తన ఎమౌంట్ లోని కాష్ డ్రాచేసి సుజాత చెప్పిన వాళ్ల బ్యాంక్ ఎకౌంట్ కి ఆ ఎమౌంట్ జమచేసి ఆ రసీదు ఆమె చేతిలో పెట్టారు. పెద్ద నిట్టూర్పు వెలువడింది ఆయన హృదయంనుండి.

సుజాతను పంపించి రావడానికి రాజశేఖ రంగారుకూడా వెళ్లారు. మేనమామను రెం డు రోజులు వుండి వెళ్లమని ఆనంద్ బాగా వత్తిడి పెట్టాడు.

రాజశేఖరంగారు పనిచాలయంలో పనిచే స్తున్న మిత్రుణ్ణి, సనత్ నగర్ లో వుంటున్న మరో స్నేహితుణ్ణి కలిపి వచ్చేసరికి రాత్రి ఎనిమిదైంది.

లోపలినుండి సుజాత ఆనంద్ ల మాట లు గట్టిగానే వినిపిస్తున్నాయి. ముందు రూంలోనే ఆగిపోయాయి ఆయన కాళ్లు.

ఆనంద్ స్వరం తీవ్రంగా వుంది.

"నన్నెన్ని చెప్పు సుజా! నీవు చేసిన పని నాకేమీ నచ్చలేదు. మామయ్య ఎంత బాధపడుతున్నాడో! ఛఛ. నన్ను అడిగేవని వాతో చెప్పేసని లేదా? నేనే అలా చెప్పి అడిగించానని అనుకుంటున్నారేమో. నాకైతే చాలా సిగ్గుగా వుంది''

"నాకుమాత్రం ఏం తెలుసు మీకు చెప్పటానికి. నిజంగా అయితే అన్నయ్య వదినలు అందరూ వున్నారు. ఈ సారి వెళితే చెల్లి వుండదేమో. మీకు ఎలాగూ సెలవు లేదంటున్నారు. సరదాగా వాళ్లతో నాలుగురోజులు గడిపివద్దామనే అనుకున్నా ను.

ఆరోజు మల్లిపూలు మాలకట్టి వదినవా ళ్లకు కూడా ఇద్దామని డాబాపైకి వెళుతూ వాళ్ల మాటలు చెవిన పడి మెట్లమీదే ఆగిపోయాను.

"నాన్నగారికి ప్రావిడెంట్ ఫండ్ వగైరా వచ్చినవి. మన ఇద్దరంకూడా చెరికొంత అడిగి తీసుకుందాం'' అని అన్నావదినలు

అనుకుంటుంటే విన్నాను. వాళ్లు అలా పట్టుబట్టి అడిగితే అమ్మా నాన్న కాదనలేరు. ఆ తరువాత ఇబ్బంది వచ్చినప్పుడల్లా వాళ్లని అడిగితే అన్నయ్యలు ఇస్తారా? ఇవ్వెందుకు? అమ్మా నాన్నా బాధ్యత ఎవరు పంచుకుందాం' అనే ఆలోచన రానివారికి డబ్బుగూర్చి ఇంత ముందాలోచన దేనికి? అందుకే నేను అలా చేశాను.

రీజనబుల్‌గా అయితే చెల్లితో పోల్చుకుంటే ఆ డబ్బు మనమూ తీసుకోవచ్చు. మనకు అలాంటి ఆశలేదు. ఏదో కాస్త డబ్బు దాచాకనే ఇల్లుకట్టుకుందాం అనుకున్నాం. అన్నయ్యలు అలా అనుకోవచ్చు. మీకే కాదు. నాకు ఆ డబ్బుమీద ఆశలేదు. నెమ్మదిగా నచ్చచెప్పి ఆ డబ్బు వారిపేరుమీదే బ్యాంకులో వేసి నెలసరి వడ్డీ పొందేలాగా ఏర్పాటు చేద్దాం'' అంది సుజాత.

''ఏమో సుజాతా! మామయ్య మనసు చాలా కష్టపెట్టావ్ అమ్మా నాన్న పోయాక ఈ రోజు ఇలా నిలబడేలా చేసింది మామయ్యే. రాగానే చెప్పెయ్యాలి. ఏమి నిర్ణయం తీసుకున్నా ఆయన ఇష్టం'' అలా ఆనంద్ అంటుండగానే రాజశేఖరంగారు లోపలకు అడుగుపెట్టారు.

''ఎంతసేపయింది నాన్నగారు'' అంది సుజాత.

''అంతా విన్నానమ్మా! ఈ తరం ఆడపిల్లగా తల్లిదండ్రులగూర్చి ఆరాటపడుతూ నీవు తీసుకున్న నిర్ణయాన్నే నేను అర్థం చేసుకోలేకపోయానమ్మా!'' అన్నారు కూతురు తలపై చేయివేసి నిమురుతూ.

తండ్రి తనను అర్థం చేసుకున్నందుకు సజాత మనసు తేలికయింది.

◇ ◆ ◇

